TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 133 ఆదివారం 05-01-2025 పేజీలు :05 వెల : 05/-

## కొత్త రేషన్ కార్డుల జారీపై కేబినెట్ ఆమోదం



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 04 :** రైతు భరోసాతో పాటు రైతు కూలీలకు ఆర్థిక సాయం, కొత్త రేషన్ కార్డుల జారీపై కేబినెట్ ఆమోదం తెలిపిందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ మూడు పథకాలు కూడా జనవరి 26 నుంచి అమలు చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతు భరోసా, రైతు కూలీలకు ఆర్థిక సాయంతో పాటు కొత్త రేషన్ కార్డుల జారీ అంశాలపై చర్చించిన కేబినెట్.. కీలక నిర్ణయాలు తీసుకున్నారు.రైతు భరోసా పథకం అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపినట్టు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఒక్క ఎకరానికి రైతు భరోసా కింద రూ.12 వేలు ఇవ్వనున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం రూ.10 వేలు ఇచ్చిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 వేలు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. అయితే.. ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులు, వెసులుబాటు దృష్ట్యా రైతు భరోసా కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.10 నుంచి రూ.12 వేలకు పెంచుకున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే.. గత ప్రభుత్వంలో రైతు బంధు ఇచ్చిన భూముల్లో.. రియల్ ఎస్టేట్‌గా మారిన స్థలాలు, గుట్టలు, రోడ్లకు రైతు భరోసా ఇచ్చేది లేదని రేవంత్ రెడ్డి తేల్చేశారు. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు.భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.12 వేల సాయం అందించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ రెండు పథకాలతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## చర్లపల్లి టెర్మినల్ ఓపెనింగ్ కు సర్వం సిద్ధం



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 04 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం (జనవరి 6 వ తేదీన) వర్చువల్ గా ప్రారంభించనున్నారు. దాదాపు వంద ఏళ్ళ తరవాత భాగ్యనగరం లో మరో రైల్వేస్టేషన్ అందుబాటులోకి వచ్చింది.అన్ని పనులు పూర్తి చేసుకొనీ ప్రజలకి ఆదుబాటులోకి వచ్చేందుకు సిద్ధం అయింది చర్లపల్లి రైల్వే స్టేషన్.జంట నగరలో రైళ్లు ప్రధానంగా మూడు ప్రధాన టెర్మినల్స్ అయిన సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు కాచిగూడ ద్వారా సేవలు అందిస్తున్నాయి. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్నరద్దీ,అవసరాలను తీర్చడానికి,సిటీ శివారు లో చర్లపల్లి రైల్వేస్టేషన్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు రైల్వే అధికారులు. 430 కోట్ల రూపాయల తో విశాలంగా, ఆధునిక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేశారు.పూర్తి గా ఎయిర్ పోర్ట్ తరాల లుక్ తో ఈ సోమవారం నుండి ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతుంది కొత్త టెర్మినల్.చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు ట్రాఫిక్ భారం తగ్గనుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి లో ఇప్పుడు 25 జతల రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. డిల్లి,మద్రాస్, కొలకత్తా,వైజాగ్ వైపు వెల్లె ట్రైన్ లు చర్ల పల్లి నుండి నడవనున్నాయి.ఇక ఈ కొత్త టెర్మినల్ రాక తో సికింద్రబాద్,నాంపల్లి,కాచిగూడ స్టేషన్ ల పై ఒత్తిడి తగ్గనుంది. ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మ్నెత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

## మగ లెక్చరర్లు మా కొద్దు
## లేడీ లెక్చరర్లను నియమించండి

**కర్నూలు (మన వెలుగు) జనవరి 04 :** కర్నూలు జిల్లాలోని ఓ ప్రభుత్వ గురుకుల కళాశాలలో పనిచేసే లైబ్రేరియన్ కామపిశాచుగా మారాడు. విద్యార్థి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు లైబ్రేరియన్‌కు దేహశుద్ధి చేశారు. సదరు లైబ్రేరియన్‌పై చర్యలు తీసుకోవాలంటూ జాతీయ రహదారిపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నాయకులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ ఘటన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బనవాసి ఏపీఆర్జేసీలో చోటు చేసుకుంది.బనవాసి దగ్గర ఉన్న ఏపీఆర్జేసీ గురుకుల కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న మద్దిలేటి ఇంటర్ చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీని పట్ల ఆ విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్, మహిళా అధ్యాపకులకు ఫిర్యాదు చేసింది. ప్రిన్సిపల్ నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆ విద్యార్థిని తన తల్లిదండ్రులకు జరిగిన సంఘటన గురించి తెలిపింది. విద్యార్థి తల్లిదండ్రులు కళాశాలకు చేరుకొని తమ బిడ్డ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన లైబ్రరీయన్‌కు దేహశుద్ధి చేశారు ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు లైబ్రేరియన్ పై ఫోక్స్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## టీచర్ మమ్మల్ని వదిలి వెళ్లొద్దు



**విజయవాడ (మన వెలుగు) జనవరి 04 :** ఉద్యోగానికి రాజీనామా చేసి స్కూల్ నుండి వెళ్లిపోతున్న టీచర్ కు ఊహించని ఘటన ఎదురైంది. తమను, తమ స్కూల్ ను వదిలి వెళ్ళొద్దంటూ టీచర్ ను అడ్డుకొని భోరున విలపించారు విద్యార్థులు. అనుకోకుండా ఎదురైన ఈ ఘటనతో టీచర్ ఒక్కసారిగా ఖంగుతింది. విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం బూడివీధి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. రామభద్రపురం బూడివీధి ప్రభుత్వ పాఠశాలలో కె. విజయగౌరీ అనే మహిళ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తుంది.సుమారు ముప్పై ఏళ్లకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన విజయగౌరీ అనేక ప్రభుత్వ పురస్కారాలు, అవార్డులు, రివార్డులు పొందారు. అంతేకాకుండా ఈమె ఉపాధ్యాయ సంఘ నాయకురాలిగా కూడా చురుకైన పాత్ర పోషిస్తుంటారు. నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పై పోరాటం చేస్తూ వస్తున్నారు. ఈ తరుణంలోనే మరికొద్ది రోజుల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకు అన్ని ఉపాధ్యాయ సంఘాలు పోటీకి సిద్ధమయ్యాయి. అందులో భాగంగా యూ టి ఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ సంఘం తరుపున విజయగౌరీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు. అందుకోసం ఆమె పనిచేస్తున్న హెడ్మాస్టర్ ఉద్యోగానికి ఆరేళ్ల సర్వీస్ ఉండగా ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. అలా ఆమె రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. దీంతో తన ఆఖరి రోజు స్కూల్ కి వెళ్లి తన తోటి సిబ్బందికి చివరిగా కలిసి వారి వద్ద నుండి వీడ్కోలు తీసుకొని ఇంటికి బయలుదేరింది. అలా వెళ్తుండగా స్కూల్ ప్రాంగణంలో ఆ స్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున విజయగౌరీని చుట్టుముట్టారు.ఆమెను గట్టిగా పట్టుకొని పెద్దగా రోదిస్తూ మేడమ్? మీరు మమ్మల్ని వదలివెళ్లొద్దు ప్లీజ్ అంటూ ఒక్కసారిగా రోధించారు. విజయగౌరీ వారిని ఎంత ఓదార్చినా వారు మాత్రం తమ కన్నీటిని ఆపుకోలేకపోయారు. ఇదంతా చూసిన విజయగౌరీకి కూడా కన్నీరు ఆగలేదు. విద్యార్థులతో పాటు విజయగౌరీ కూడా కన్నీటి పర్యంతం అవ్వడంతో స్కూల్ ఆవరణంతా అలజడిగా మారింది. చివరికి విజయగౌరీ తేరుకుని విద్యార్థులను ఓదార్చింది. తను తరుచూ స్కూల్ కి వస్తానని, మిమ్మల్ని అందరినీ కలుస్తానని, మీరు భాధ పడవద్దని, ఎమ్మెల్సీ అయ్యి స్కూల్ ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పడంతో విద్యార్థులు తమ ఏడుపును కొంత అదుపు చేసుకున్నారు.స్కూల్ లో విజయగౌరీ విద్యార్థులతో స్నేహభావంగా వ్యవహరించేది. వారికి పాఠాలతో పాటు చిత్రలేఖనం, ఆటలు, పాటలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ సరదా సరదాగా గడిపేది. అలా విజయగౌరి పై విద్యార్థులు కూడా తెలియకుండానే అభిమానం పెంచుకున్నారు. ఈ క్రమంలో విజయగౌరి స్కూల్ నుండి శాశ్వతంగా వెళ్ళిపోతుందని తెలిసి విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఇదే అంశం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది.

## 110 కిలోల గంజాయి పట్టివేత



2లో

# 110 కిలోల గంజాయి పట్టివేత

**అనకాపల్లి (మన వెలుగు) జనవరి 04 :** అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం అడ్డరోడ్డు వద్ద ఓ కారు అనుమానాస్పదంగా ఉంది. ఓ లాడ్జ్ సమీపంలో కారును పార్క్ చేసి పెట్టారు. కారులో అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు కూడా ఉన్నారు. వారిని ప్రశ్నిస్తే రాజస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించారు పోలీసులు. ఎందుకు వచ్చారు అనే ఆరా తీస్తే పొంతనలేని సమాధానం చెప్పారు. అయితే కారుకు ఏపీ రిజిస్ట్రేషన్ తో నెంబర్ ప్లేట్ ఉంది.. కానీ అందులో ఉన్నది రాజస్థాన్ కు చెందిన వాళ్లు. దీనిపై కూపీ లాగారు పోలీసులు. ఈలోగా కారును అనుమానంతో చెక్ చేస్తే.. 22 ప్యాకెట్లు కనిపించాయి. వాటిలో 110 కిలోల గంజాయి ఉంది. కారుకు ఉన్న రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ వివరాలపై ఆరా తీసిన పోలీసులకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అయింది. విషయం ఏంటంటే రాజస్థాన్ రిజిస్ట్రేషన్ తో ఉన్న కారు నెంబర్ ప్లేట్ పై ఏపీకి చెందిన మరో రిజిస్ట్రేషన్ నెంబరు ప్లేటును అమర్చారు. ఆన్లైన్లో ఆరా తీసి ప్రశ్నిస్తే అసలు గుట్టు బయటపడింది. ఒరిస్సా నుంచి గంజాయి కొనుగోలు చేసి రాజస్థాన్‌కు తరలిస్తున్నట్టు గుర్తించారు పోలీసులు. కారును కోటవురట్ల ఎస్సై రమేష్, సీఐ రామకృష్ణ సీజ్ చేశారు.

# కొబ్బరికాయలు కొట్టుడు కాదు అభివృద్ధి చేసి చూపిస్తాం

**- మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్**



**ముధోల్ (మన వెలుగు) జనవరి 04 :** కొంతమంది నాయకులు కొబ్బరికాయలు కొట్టి అభివృద్ధిని మరిచిపోతున్నారని ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ ఆరోపించారు. నియోజకవర్గం కేంద్ర మైన ముధోల్ లో శనివారం మహాలక్ష్మి టెంపుల్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముధోల్ లో జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క సహకారంతో రూ.80 లక్షలతో సంవత్సరకాలంలోనే సిసి రోడ్డు, డ్రైనేజీలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి తాను ఓడిపోయినప్పటికీ ఇచ్చిన మాట నెరవేర్చడానికి సిసి రోడ్డు, డ్రైనేజీని మంజూరు చేసి నాణ్యతతో పనిని పూర్తి చేయించాను అని తెలిపారు. గతంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందిన ముధోల్ ను పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. బిజెపి ఎంపీ గెలిచిన ముధోల్ కు అభివృద్ధి జరగలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోనే ముధోల్ అభివృద్ధి చెందిందని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో నియోజకవర్గంను అన్ని రంగాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. కొందరు నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ముధోల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. మహాలక్ష్మి టెంపుల్ నుండి గాంధీ చౌక్ వరకు రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ ను మాజీ ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. సిసి రోడ్డుకు సక్రమంగా క్యూరింగ్ చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఎజాజోద్దిన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల గంగారేడ్డి, యూత్ అధ్యక్షుడు దుడ్డు ప్రసాద్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, పతంగి కిషన్, రావుల శ్రీనివాస్, అజీజ్, ఖాలిద్ పటేల్, ఇమ్రాన్ ఖాన్,దిగంబర్, శంకర్ చంద్రే,బోజరాం పటేల్, నజీమ్,షమీమ్, తదితరులు ,పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 04 :** కుంటాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ 23 లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ,తహశీల్దార్,ఆయా తాజా మాజీ, సర్పంచులు,ఎంపీటీసిలు, మండల నాయకులు, కార్యకర్తలు , మండల ఆయా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 04 :** జిల్లా గ్రామీణాభివృద్ధి - ఈజీ ఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియో గం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలుపు తూ శనివారం కలెక్టర్ తన ఛాంబర్లో జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రైవేటు కంపెనీల నుండి ఈనెల 7న పి ఎస్ ఆర్ గార్డెన్స్ చల్వాయి నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొంది విధంగా, మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ ఎం. సంపత్ రావు, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ రఫిక్, డిపిఎం ఏ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు విధిగా లైసెన్స్ తీసుకోవాలి



**ముధోల్ (మన వెలుగు) జనవరి 04 :** వ్యాపారస్తులు విధిగా ట్రేడ్ లైసెన్స్ లను తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటి పన్ను వసూలు చేస్తున్న తీరును ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం స్థానిక షాపుల్లో ట్రెడ్ లైసెన్స్ జారీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత గడువులోగా జారీ చేయడం జరుగుతుందన్నారు. ట్రేడ్ లైసెన్స్ తో వ్యాపారస్తులకు ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఇంటి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది సైతం ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేకంగా అదృష్ట సాధించాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ-వీధి దీపాలు- నీటి సరఫరాపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ లబ్ధిదారుల సర్వేను సైతం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సుదర్శన్, ఈవో ప్రసాద్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మన వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహసీల్దార్



**ముధోల్ (మన వెలుగు) జనవరి 04 :** నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని మన వెలుగు పత్రిక క్యాలెండర్ ను ముధోల్ తహసీల్దార్ శ్రీకాంత్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులకు తీసుకోచ్చే బాధ్యత విలేకరులదేనని గుర్తు చేసారు.రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల కోసం పని చేస్తున్న విలేకరులకు తమ అభినందనలు తెలియజేసారు. అనంతరం మన వెలుగు క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది.

# పెట్రోల్ డబ్బాతో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 04 :** తన ఇంటి నిర్మాణ పనులను మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన టీపీఓ ఆపుతున్నారంటు ఓ బాధ్యతుడు పెట్రోల్ డబ్బాతో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన ఘటన శనివారం నిర్మల్ జిల్లా పట్టణంలో జరిగింది వివరాల మేరకు సోమవార్ పేట్ కి చెందిన రమేష్ తన నూతన ఇంటి నిర్మాణం చేపట్టగా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కుటుంబకులు సమేతంగా ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు.

# సరస్వతీ శిశు మందిరాలతో సంస్కారవంతమైన విద్య

**- జిల్లా స్థాయి ఖేల్ ఖుద్ పోటీలను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే**





**ముధోల్ (మన వెలుగు) జనవరి 04 :** సరస్వతి శిశు మందిరాలతో సంస్కారవంతమైన విద్య అందుతుందని ఎంపీ గోడం నగేష్,ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శనివారం భైంసా లోని సరస్వతి శిశు మందిర్ సుభద్ర వాటిక లో జిల్లా స్థాయి ఖేల్ ఖుద్ పోటీలను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. 1967 నుంచి నిర్మల్ జిల్లా నుండి సరస్వతి శిశు మందిరాలు ప్రారంభమై నేడు రాష్ట్రమంతా పాఠశాలలు వెలిసి వేలాది మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారన్నారు.దివంగత మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ మాశేట్టి వార్ శిశు మందిరాలకు విశిష్ట సేవలు అందించాలని ఈ సేవలను ఇక్కడ ప్రాంతవాసులు ఎన్నటికీ మర్చిపోరన్నారు. తమ తల్లి స్మారకర్థం కోట్లాది రూపాయల విలువైన భూమి శిశు మందిరాలకు ఇవ్వడం ఆయన సేవకు నిదర్శనమన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఆట పోటీల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. శిశు మందిర్ అభివృద్ధికి తమవంతుగా పాటుపడతామని అన్నారు.భవన, ప్రహరీ గోడ నిర్మాణానికి తమ వంతుగా నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం క్రీడాజ్యోతి వెలిగించి, పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యాపీఠం అదిలాబాద్ విభాగ్ అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రెడ్డి, పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హరిస్మరణ్ రెడ్డి, మండల విద్యాధికారి సుభాష్, రమేష్ మాశేట్టి వార్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో ఒకరికి 14 రోజుల రిమాండ్

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 04 :** తరచూ దొంగతనం చేసిన రమేష్ రెడ్డి రిమాండ్ కు తరలించిన పోలీసులు తెలిపారు. ఏ ఎస్పీ రాజేష్ మీన తెలిపిన వివరాల ప్రకారం న్యూ పోచంపాడు భాగ్యనగర్ చెందిన రాజేశ్వర్ రెడ్డి గత నెలలో హనుమాన్ టెంపుల్ చోరీ చేయగా అతనిని అరెస్ట్ చేయడం జరిగింది. జైలు నుంచి విడుదలైన తర్వాత ఈ నెల ఒకటో తేదీ పలు ప్రదేశాలలో దొంగతనానికి పాల్పడి పారిపోయాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రాజేష్ రెడ్డి ని అరెస్ట్ చేసి 14 రోజులు రిమాండ్ కు తరలించారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

**- ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై సమీక్ష**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 04 :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారుల ను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయ ర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అంతకుముందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ల వారిగా పని దినాలు, చేపడుతున్న పనులు, తదితర అంశాల పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారులు, ఎపిడి, ఎంపిడిఓ లు, ఎం పి ఓ,లతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలు, వనమహోత్సవం, తదితర అంశాల పై అన్ని మండలాల ఎంపిడిఓ లు ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను అడిగి తెలుసుకున్నా రు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను గడువు లోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలనువచ్చే జనవరి 31 లోగా టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ చేపట్టాలని తెలిపారు. లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు.క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, ఎల్డిఎం, ఏ పి డి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడి ఓ లు, ఎం పి ఓ లు, ఏ పి ఓ లు, ఏ పి ఎంలు, సి సి లు, ఎస్ బి ఎం, టి ఎ లు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్**







**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 04 :** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణా లపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్స వాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, ఆర్డీఓ కే. వెంకటేష్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు.రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ముధోల్ (మన వెలుగు) జనవరి 04 :** మండల కేంద్రమైన ముధోల్ లోని కొలిగల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నాగేష్ తమ్ముడు గంగాధర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, రావుల శ్రీనివాస్, షకీల్ తదితరులున్నారు

# ప్రజలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేరుస్తుంది



**ముధోల్ (మన వెలుగు) జనవరి 04 :** ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికై చిత్తశుద్ధితో పని చేస్తోందని శనివారం మండల కేంద్రమైన ముధోల్ లో మహాలక్ష్మి ఆలయం నుండి గాంధీ చౌక్ వరకు చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కుబడిగా కొందరు నాయకులు ఎవరికీ వారే అభివృద్ధిపై మాటలకే పరిమితమవుతున్నరని ఆరోపించారు. గత 10 సంవత్సర కాలంలో బిఆర్ఎస్ ముధోల్ ను పట్టించుకోలేదని ఎద్దేవచేశారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క సైతం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతూ నిధులను మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా గుంతలతో ఉన్న రోడ్డును ఏ నాయకులు పట్టించుకోలేదని వాపోయారు. కాంగ్రెస్ హయాంలోనే 80 లక్షల రూపాయలు మంజూరు చేసి రెండు విడతలుగా జ్యోతిభాపూలే చౌక్ నుండి గాంధీ చౌక్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు. కొందరు నాయకులకు నియోజకవర్గంలోని ప్రాంతాలపై ఏ మాత్రం అవగాహన లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధికి తాము కృతనిశ్చయంతో ఉన్నామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై భారం మోపకుండా ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మాట్లాడుతున్న నాయకులను నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజల ఆశయాలుకు అనుగుణంగానే ముందుకు వెళుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, నాయకులు శంకర్ చంద్రే, ఇజాజోద్దీన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పతంగే, దుడ్డు ప్రసాద్, గోవింద్ పటేల్, రావుల శ్రీనివాస్, దిగంబర్, నజీమ్, ఖలీద్ పటేల్, అజిజ్, ఇమ్రాన్, షామిమ్, భోజరామ్, యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అంకితభావంతో సేవలందించాలి



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) జనవరి 04 :** ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాల యంలో జిల్లాలోని 4 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా,ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది, ఐటి వింగ్ జిల్లా కోఆర్డినేటర్ మరియు పోషణ్ అభియాన్ సిబ్బందితో ఐసిడిఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ కార్యక్రమా లపై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా గతనెల నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు స్థితిగతులను పరిశీలించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఐసిడిఎస్ సేవలను మరింత పటిష్టంగా అమలుచేయడం పై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)రాష్ట్ర స్థాయిలో సమీక్షా సమావేశంను నిర్వహించారని తెలిపారు.ఎలాంటి లోటుపాట్లు లేకుండా లబ్దిదారులకు ఐసిడిఎస్ ద్వారా సమగ్రమైన సేవలను ఎలా అందించాలని అన్ని జిల్లాల జిల్లా సంక్షేమ అదికారులకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలో ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.లబ్దిదారులకు సకాలంలో నాణ్యమైన సేవలు అందాలంటే జిల్లాలో ఉన్న సీడీపీవో లు మరియు వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది అందరు సమన్వయముతొ పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీలు, బాలింతలు మరియు 3 నుండి 6 సం.ల లోపు వయస్సున్న పిల్లలు అందరూ ప్రతీ రోజు అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చూడాలని, లబ్దిదారులకు అక్కడే నాణ్యమైన పౌష్టికాహార%శీ% అందించాలని సూచించారు. 3 నుండి 6 సం.ల వయస్సున్న పిల్లలకు కార్పోరేట్ కీ దీటుగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అమ్మ మాట అంగన్వాడీ బాట అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, దాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణను కూడా అందించడం జరిగిందని గుర్తుచేశారు. కావున ఈ అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుండి 6 సం.ల వయస్సున్న చిన్నారులకు తప్పనిసరిగా ఆట పాటలతో కూడిన పూర్వప్రాథమిక విద్యను అందించాలని సూచించారు. అలాగే మన శాఖ ద్వారా లబ్దిదారులకు అందించే వివిధ రకాల సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి వాటిని నిరంతరం సులభరీతిలో పర్యవేక్షించేలా వివిధ యాప్ లను ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు అంగన్వాడీ టీచర్లకు అందరికీ స్మార్ట్ ఫోన్ లు కూడా అందించడం జరిగిందని అన్నారు. కాగా అంగన్వాడీ టీచర్లు తమ అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ది దారుల నమోదు, వారి హాజరు, వారికి అందిస్తున్న సేవలకు సంబందించిన వివిధ వివరాలను ఎన్.హెచ్.టీఎస్, పోషణ్ ట్రాకర్ యాప్ లలో విధిగా నమోదు చేసేలా సెక్టార్ స్థాయి లో సూపర్వైజర్లు, ప్రాజెక్టు స్థాయిలో సీడీపీవో నిరంతరం పర్యవేక్షిచాలని సూచించారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ప్రతీ ప్రాజెక్టు కు అందుబాటులో ఉన్న పోషణ్ అభియాన్ సిబ్బంది సేవలను వినియోగిచుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికార యంత్రాంగం అందరూ అంకితభావంతొ మరియు సమన్వయము తో పనిచేసి మన జిల్లా కలెక్టర్ దివాకర మార్గదర్శకత్వంలో మన మంత్రి దనసరి అనసూయ (సీతక్క ఆలోచనలకు అనుగుణంగా మన ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందజలో ఉంచేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు, తాడ్వాయి, ఏటూరునాగారం, వెంకటాపురం ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా, ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది, వింగ్ జిల్లా కోఆర్డినేటర్ మరియు పోషణ్ అభియాన్ సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి



**ముధోల్ (మన వెలుగు) జనవరి 04 :** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని అదిలాబాద్ ఎంపీ జి నగేష్ అన్నారు. బైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)- 2025 కాలసూచీలను ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్-ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీ గొడం నగేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలని దేశ భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. సమాజాన్ని, ప్రజల్ని మంచి వైపు తీసుకెళ్లే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జాతీయ నాయకుల గొప్పతనాన్ని నేటి తరాలకు అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ సుభాష్, డా.దామోదర్ రెడ్డి, హరిస్మరన్ రెడ్డి, తపస్ నాయకులు నవీన్ కుమార్, జి రాజేశ్వర్, నాగాచారి, దేవేందర్, హన్మాండ్లు, గంగాధర్, నరేష్, వెంకట్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పతకాలకు ఎంపికైనా వారిని అభినందించిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 04 :** పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పత కాలు ఎంపిక అయన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీని పోలీస్ ప్రదాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధినిర్వ హణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుం దని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమ మైన సేవలు అందించి విధినిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి ఆకాంక్షించారు.హెడ్ కానిస్టేబుల్ రాములుకు ( సేవ పథకం), హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్ రాజుకు ( సేవ పథకం), హెడ్ కానిస్టేబుల్ మొయినుద్దీన్ కు (సేవ పథకం), హెడ్ కానిస్టేబు ల్ నసీముద్దీన్ కు (సేవ పథకం), హెడ్ కానిస్టేబుల్ శంకరయ్యకు (సేవ పథకం),హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ తకీయుద్దన్ (సేవ పథకం),హెడ్ కానిస్టేబుల్ పోచయ్యకు (సేవ పథకం),హెడ్ కానిస్టేబుల్ మోహన్ లాల్ కు (సేవ పథకం) అందుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి

**నారాయణపేట (మన వెలుగు) జనవరి 04 :** కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లాలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే..కోడంగల్ ,కొత్తపల్లి మండలం, దుప్పటిగాట్టు గ్రామంలో పొలం దగ్గర ప్రమాదవశత్తు కరెంట్ షాక్ తగిలి, వడ్ల కురుమప్ప అక్కడికక్కడే మృతి చెందాడు,అదే గ్రామానికి చెందిన సాయిరెడ్డి అనే రైతు పొలానికి రక్షణ కవచం కోసం పొలం చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడంతో రైతు కురుమప్ప కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు